క్లుప్తంగా...

నేడు భగవద్గీతపై హబ్సిగూడలో కవి సమ్మేళనం

సాక్షి, హైదరాబాద్‌: వ్యక్తిత్వ వికాసానికి ఉపయోగపడే భగవద్గీతపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో తొలిసారి భగవద్గీతపై సత్యశోధన- శక్తిసాధన, శ్రీ భగవద్గీత పబ్లిసిటీ సొసైటీ ఆధ్వర్యంలో కవిసమ్మేళనాన్ని ఏర్పాటు చేసినట్లు శ్రీ భగవద్గీత పబ్లిసిటీ సొసైటీ ఓ ప్రకటనలో తెలిపింది. ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 వరకు హబ్సిగూడ మూడో వీధిలోని ఇం.నెం .2-19/4 లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొంది. గీతావధాని డాక్టర్ యడ్లపల్లి మోహన్‌రావు ఆధ్వర్యంలో శ్రీభగవద్గీతపై సమీక్ష సమావేశం ఉంటుందన్నారు. వివరాలకు మొబైల్ నెంబర్ 9490440178లో సంప్రదించాలని నిర్వాహకులు పేర్కొన్నారు.

శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

మల్లాపూర్‌: టెన్త్, ఇంటర్, డిగ్రీ చదివిన 18 నుంచి 25 ఏళ్ల లోపు నిరుద్యోగ యువతీ, యువకులు ఉద్యోగ కల్పనలో భాగంగా నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ అన్నారు. శనివారం మ్యాజిక్ బస్ ఇండియా, ఎన్‌జీఓ ఫౌండేషన్ సభ్యులు కార్పొరేటర్‌ను కలిశారు. నిరుద్యోగుల శిక్షణ శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్య క్రమంలో సంస్థ సభ్యులు శ్వేత, సాత్విక, రజితా, సంహిత శర్మ తదితరులు ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం



శ్రమదానం చేస్తున్న కార్పొరేటర్ మీనా ఉపేందర్‌రెడ్డి

అల్వాల్‌: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే అందరూ ఆరోగ్యంగా ఉంటారని నేరేడ్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ మీనా ఉపేందర్‌రెడ్డి అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని యాప్రాల్ ఓంశ్రీ బిల్డర్లు, మణిఎన్‌క్లేవ్ వాసులు నిర్వహించిన క్లీన్ అప్ అండ్ అవేర్‌నెస్ కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిసరాల్లో పేరుకుపోయిన చెత్త వ్యర్థాలను తొలగించారు. కార్యక్రమంలో ఉపేందర్‌రెడ్డి, మీనా రవీంద్రన్, శివ, మోహన్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రచార కార్యదర్శిగా ప్రకాష్



ప్రకాష్‌కు నియామక పత్రం అందజేస్తున్న ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ తదితరులు

ఉప్పల్‌: ఉప్పల్ నియోజకవర్గ బీజేపీ ప్రచార కార్యదర్శిగా ఎల్లగోని ప్రకాష్ నియమిలయ్యారు. ఈ మేరకు శనివారం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తన పై పార్టీ నమ్మకం ఉంచి అప్పజెప్పిన బాధ్యతను నిబంధనలకు లోబడి నిర్వర్తిస్తానని ప్రకాష్ పేర్కొన్నారు. నియామకానికి సహకరించిన గోరిగ కృష్ణ, మహంకాళి లక్ష్మణ్, రావుల బాలకృష్ణ గౌడ్, బొంగు రమేష్ , దేవసాని బాలచందర్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఈఎస్‌ఐలో టీఎంఈ యూనియన్ ఆవిర్భావ వేడుకలు



టీఎంఈ యూనియన్ ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

మల్లాపూర్‌: నాచారం ఈఎస్ఐ ఆస్పత్రిలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. యూనియన్ నాయకులు బాలకృష్ణ జెండాను ఎగురవేశారు. యూని యన్ ఆధ్వర్యంలో చేపడుతున్న పోరాటాలు, విజయాలను వివరించారు. కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు విక్టోరియా, కార్యదర్శి వేణుకుమార్, అరుణ, సత్యనారయణ, ధన్‌రామ్, సౌందర్య, సంతోష్, నర్సింగ్‌రావు, సుల్తానా, ఈఎస్ఐ ఆస్పత్రి సిబ్బంది, స్టాఫ్ నర్సు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగ్‌ల పంపిణీ

మల్కాజిగిరి: ఎల్లద్దాయి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం పీవీఎస్ కాలనీలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంఘ సేవకుడు ఆంథోని చిన్నారులకు స్కూల్ బ్యాగ్‌లు, కిట్స్ అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి రత్న వనజ, అరుణజ్యోతి, సానాది శంకర్, సేర్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆసరా లేక నిరాశ

- ఆగస్టు నుంచి కొత్త పింఛన్లకు దరఖాస్తు చేసుకునే వెబ్‌సైట్ నిలిపివేత
- జనవరి నుంచి స్పౌజ్ దరఖాస్తులకు మాత్రమే అవకాశం
- భర్త లేదా భార్య చనిపోయిన వారి నుంచి మాత్రమే దరఖాస్తుల స్వీకరణ
- కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న దరఖాస్తుదారులు



సాక్షి,మేడ్చల్ జిల్లా: ఆసరా పింఛను లబ్ధిదారులకు ఎదురుచూపులు తప్పడం లేదు. దరఖాస్తుల కోసం మండల పరిషత్ కార్యాలయాల్లో అవకాశం లేకపోవడంతో లబ్ధిదారులకు నిరాశే ఎదురవుతోంది. దరఖాస్తుల కోసం ఏర్పాటు చేసిన వెబ్‌సైట్ దాదాపు 11 నెలలుగా నిలిపివేయడంతో తమ పింఛన్లకు ఎప్పుడు మోక్షం లభిస్తుందోనని లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

– ఆగస్టు నుంచి నిలిపివేత...

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 1,47,778 ఆసరా పింఛన్లకు ప్రతి నెలా రూ.36.48 కోట్లు కేటాయిస్తున్నారు. కొత్త పింఛన్ కోసం మండల పరిషత్, మున్సిపల్ సర్కిల్ కార్యాలయాలు, పురపాలక సంఘాల కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకుంటే అధికారులు క్షేత్రస్థాయి విచారణ చేపడతారు. అర్హుల పేర్లను సంబంధిత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసి డీఆర్డీఓకు, అనంతరం సెర్ప్ ప్రధాన కార్యాలయానికి పంపిస్తారు. అక్కడి నుంచి పింఛన్ మంజూరు చేస్తే వాటిని లబ్ధిదారులకు అందజేస్తారు. గతేడాది ఆగస్టులో పింఛను దరఖాస్తుల వెబ్‌సైట్‌ను నిలిపివేశారు. దీనిపై సమాచారం లేకపోవడంతో పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. గత జనవరి నుంచి కేవలం స్పౌజ్ పింఛన్ దరఖాస్తులకు మాత్రమే అవకాశం కల్పించారు. దీంట్లో భర్త వృద్ధాప్య పింఛన్ పొందుతూ మరణిస్తే అతని భార్యకు దానిని బదలాయిస్తున్నారు. కొత్త దరఖాస్తులను వెబ్‌సైట్ తీసుకోవడం లేదు. స్పౌజ్ పింఛన్ల కోసం జనవరి నుంచి ఇప్పటి వరకు నెలకు 50 నుంచి 70 చొప్పున 400 పైగా దరఖాస్తులకు అవకాశం కల్పించారు. గతేడాది ఆగస్టు కంటే ముందు జిల్లాలో 3,457 మంది దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. దాదాపు ఏడాదిగా జిల్లాలో భర్తలు చనిపోయినవారు, వృద్ధాప్య, దివ్యాంగుల తదితర పింఛన్లకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకునే అవకాశం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాంకేతిక సమస్యలు ఇతర కారణాలతో లబ్ధిదారులకు పింఛన్లు అందకుండా పోతున్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు అందించి ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

ఆదేశాలు రాగానే చర్యలు..

కొత్త పింఛన్లకు దరఖాస్తు చేసుకోవడానికి ప్రస్తుతం స్పౌజ్ మినహా మిగతా వారికి అవకాశం లేదు. ఆగస్టు నుంచి కొత్త పింఛన్ల దరఖాస్తులకు అప్‌లోడ్ ప్రక్రియ నిలిచిపోయింది. ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందగానే అర్హులందరి దరఖాస్తులకు ప్రతిపాదనలు పంపించి మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటాం. ఆగస్టుకు ముందు ప్రభుత్వం జిల్లాకు 48 వేల కొత్త పింఛన్లు మంజూరు చేయగా, వారికి ప్రతి నెల పింఛన్ డబ్బులు అందుతున్నాయి.

-పద్మజారాణి, డీఆర్‌డీఓ, మేడ్చల్ జిల్లా

గిరిజనుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



గిరిజనోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి తదితరులు

హబ్సిగూడ: గిరిజనుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం హబ్సిగూడలోని వెలుగుగుట్ట సేవాలాల్ భవన్ వద్ద గిరిజనోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గిరిజనులు ఆత్మగౌరవంతో బతికేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేశారన్నారు. గిరిజనుల సంక్షేమంతో పాటు అభివృద్ధికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఉప్పల్ సర్కిల్ డీసీ అరుణకుమారి, కాప్రా సర్కిల్ డీసీ శంకర్, ఈఈలు నాగేందర్, హరిలాల్, ఐలా కమిషనర్ ఉమామహేష్, ప్రాజెక్టు ఆఫీసర్స్ రమాదేవి, శ్రీనివాస్, డీఈలు చందన, నాగమణి, శానిటేషన్ సూపర్‌వైజర్స్ సుదర్శన్, ఏఈ సాయికిరణ్, కార్పొరేటర్లు ప్రభుదాస్, పన్నాల దేవేందర్‌రెడ్డి, నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, గరిక సుధాకర్, డాక్టర్ చారి, శ్రీనివాస్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, రవీందర్‌రెడ్డి, సోమిరెడ్డి, ముత్యంరెడ్డి, శివ, శ్రీధర్, గిరిజన నాయకులు లింగానాయక్, రవినాయక్, నరేందర్‌నాయక్, గణేష్‌నాయక్, మలానాయక్, బిక్కునాయక్, రమేష్‌నాయక్, యాదమ్మ, ధనలక్ష్మీ, భాగ్యరేఖ, రాజ్యలక్ష్మీ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

హబ్సిగూడ: సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరమని ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి అన్నారు. నియోజకవర్గానికి వ్యక్తికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన ఎల్‌వోసీ పత్రాన్ని శనివారం లబ్ధిదారుడికి అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, మేకల ముత్యంరెడ్డి, రవీందర్ రెడ్డి, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బల్కంపేటకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

కాప్రా: ఈ నెల 19, 20వ తేదీల్లో జరిగే బల్కంపేట ఎల్లమ్మ బోనాల ఉత్సవాలకు టీఎస్ఆర్టీసీ కుషాయిగూడ డిపో పరిధిలోని ఈసీఐఎల్, నాగారం, దమ్మాయిగూడ, అంబేద్కర్‌నగర్ ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు కుషాయిగూడ డిపో మేనేజర్ చంద్రకాంత్ తెలిపారు. ఉదయం 6 గంటల నుండి ప్రతి అరగంటకు ఒక బస్సు అందుబాటులో ఉంటుందని ఆయా ప్రాంతాల వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నేడు విద్యార్థులకు సైకిల్ రైడ్

సాక్షి, సిటీబ్యూరో: సికింద్రాబాద్‌లోని లాలాగూడలో ఉన్న తక్షశిల పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 గంటలకు ఐదు నుంచి 10వ తరగతి విద్యార్థులకు సైక్లింగ్ ఈ వెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సైకిల్ రైడ్ ఈవెంట్ తార్నాక పెట్రోల్ పంప్ నుంచి ఎన్‌జీఆర్ఐ డౌన్ తార్నాక వరకు ఉంటుందన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఈవెంట్‌లో భాగస్వాములు కావాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలి



భరోసా యాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

రామంతాపూర్ : ఉప్పల్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన స్థానికులకు రైల్వే ప్రాజెక్టులో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా టీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ఉప్పల్ నియోజకవర్గ ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మందముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ నుంచి వివిధ బస్తీల్లో, కాలనీల్లో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడి ఆధ్వర్యంలో నిర్వహించిన భరోసా యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉప్పల్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన స్థానికులకు రైల్వే ప్రాజెక్టులో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా టీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పార్టీ రూపొందించిన యూత్ డిక్లరేషన్ ప్రకారం 75 శాతం ఉద్యోగాలు స్థానికులకు దక్కే విధంగా కృషి చేస్తామన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలంటే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవాలని కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిధులు శివారెడ్డి, పసుల ప్రభాకర్‌రెడ్డి, కంది ఆగిరెడ్డితో పాటు వివిధ డివిజన్ల కాంగ్రెస్ అధ్యక్షులు, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మల్లాపూర్‌: నాచారం ఇండోర్ సబ్‌స్టేషన్, 11 కేవీ వైజయంతి ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు నాచారం విద్యుత్ ఏఈ నాగరాజు తెలిపారు. బాబానగర్, రవీంద్రనగర్, రాఘవేంద్రనగర్, దుర్గానగర్, కార్తికేయనగర్ కాలనీలో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

పార్టీ బలోపేతానికి సమష్టి కృషి



సమావేశంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

అల్వాల్‌: నియోజకవర్గ పరిధిలో బీజేపీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పార్టీ సీనియర్ నాయకులు ఆనంద్ అన్నారు. శనివారం నేరేడ్‌మెట్‌లో నిర్వహించిన డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నరేంద్రమోదీ 9 సంవత్సరాల పాలనలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకున్నారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తేవడమే ధ్యేయంగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఉమామహేశ్వరి, జీకే. హన్మంతరావు, ధనలక్ష్మీ, మల్లేష్, సుధాకర్, తమిళవాణి, కస్తూరి, బాబన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

డబ్బులు దండుకుని వసతులు కల్పించరా?

హెచ్‌ఎండీఏ తీరుపై భగ్గుమన్న భగాయత్ అసోసియేషన్ ఆగ్రహం



సమావేశంలో మాట్లాడుతున్న కన్వీనర్ మధుసూదన్ రెడ్డి

ఉప్పల్‌: రాష్ట్ర ప్రభుత్వ ఖజానాను నింపుతున్న ఉప్పల్ భగాయత్ హెచ్‌ఎండీఏ ప్రభుత్వ లే అవుట్‌లో కనీస వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఫ్లాట్స్ అసోసియేషన్ నేతలు ఆరోపించారు. అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మేకల భారతి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్లాట్ యాజమానులు, స్థానికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే ఇళ్లు నిర్మించుకున్న వారు అనేక అవస్థలు పడుతున్నా పట్టించుకోవడం లేదని వారు వాపోయారు. భూములను వేలం వేసుకుంటూ డబ్బులు దండుకుంటున్న హెచ్‌ఎండీఏ అధికారులు లే అవుట్‌లో కనీస వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. గుంతలు తేలిన రోడ్లతో రాత్రి వేళల్లో ప్రమాదాల బారిన పడుతున్నామన్నారు. కనీసం మంచి నీటి పైప్ లైన్‌ను వేయకపోవడం దారుణమన్నారు. ఇప్పటి వరకు లే అవుట్‌లో పార్కులు, స్మశాన వాటిక, కమ్యూనిటి హాళ్ల నిర్మాణం ఎందుకు చేపట్టలేదో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, హెచ్‌ఎండీఏ అధికారుల వైఖరిపై ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో దుబ్బ నర్సింహా రెడ్డి, మేకల శివారెడ్డి, సల్ల వీరా రెడ్డి, సందీప్ సింగ్, మేకల హనుమంత రెడ్డి,జెట్ట అజయ్, పిసాటి అంజిరెడ్డి,నాయబు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ



విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న బండారి లక్ష్మారెడ్డి

కుషాయిగూడ: మల్కాజిగిరి పార్లమెంట్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ మర్రి రాజశేఖర్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా బీఎల్ఆర్ ట్రస్టు ప్రతినిధి నేమూరి మహేష్‌గౌడ్ ఆధ్వర్యంలో చర్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి బీఆర్ఎస్ సీనియర్ నేత, బీఎల్ఆర్ ట్రస్టు ఛైర్మన్ బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శోభారాణి, స్థానిక నేతలు నర్సింహ ముదిరాజ్, ఆనంద్‌రాజ్‌గౌడ్, గడ్డం రమేష్, సుభాష్, వెంకటేష్, లక్ష్మీనారాయణ, లోక్‌నాథ్, యూసుఫ్, వంశీ,కార్తీక్, రాజు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల అభివృద్ధికి కృషి



గిరిజనోత్సవ వేడుకల్లో పాల్గొన్న మేయర్ బుచ్చిరెడ్డి

బోడుప్పల్‌: బీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తుందని బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం బోడుప్పల్ దేవీ ఫంక్షన్ హాల్ జరిగిన గిరిజనోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బంజారుల సంక్షేమానికి స్థలం కేటాయించి కమ్యూనిటీ హాల్‌ను నిర్మిస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వారిని అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్, మేనేజర్ మంజులత, కార్పొరేటర్లు భూక్యా సుమన్‌నాయక్, కొత్త చందర్‌గౌడ్, కొత్త శ్రీవిద్యగౌడ్, సింగిరెడ్డి పద్మారెడ్డి, మహేశ్వరి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ జాన్ పాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అరోరాలో ఘనంగా బొరియాలిస్ ఫెస్ట్



మేడిపల్లి: పర్వతాపూర్ అరోరా టెక్నాలజికల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ కాలేజ్ క్యాంపస్‌లో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి సాంకేతిక, సాంస్కృతిక సాహిత్య, బొరియాలిస్ ఫెస్ట్ రెండవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా వివిధ కళాశాలలనుంచి వచ్చిన విద్యార్థులు సాహిత్య, సాంస్కృతిక పోటీల్లో పాల్గొన్నారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు గ్రాండ్ ఫినాలేలో పాల్గొంటారని కళాశాల డైరెక్టర్ శ్రీకాంత్ జట్ల తెలిపారు. ఈ గ్రాండ్ ఫినాలేకి ప్రముఖ ప్లే బ్యాక్ సింగర్ హారిక నారాయన్, స్టూడెంట్ ట్రైబ్ సీఈఓ చరన్ లక్కరాజు, ఉస్మానియా యునివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ మృదుల హాజరుకానున్నట్లు ఫెస్ట్ కన్వీనర్ శ్రావణ్ కుమార్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఫెస్ట్ కో కన్వీనర్లు రాజేందర్,అనిల్ కుమార్ ,అజయ్ కుమార్, రిజిస్ట్రార్ బాలకృష్ణా రెడ్డి, విభాగాల అధిపతులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మంచినీటి పండగను విజయవంతం చేయండి

- ఇంటింటికీ నీటి సరఫరాపై ప్రచారం చేయాలి
- మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమయ్ కుమార్



సాక్షి, మేడ్చల్ జిల్లా: తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వం సూచించిన మేరకు ఈనెల 18న (ఆదివారం) మంచినీటి పండగ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అమయ్‌కుమార్ అన్నారు. మంచినీటి పండగ సందర్భంగా డబుల్‌పురాలో నిర్వహించనున్న కార్యక్రమాల్లో రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి పాల్గొంటారన్నారు. ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, పాత్రికేయులతోసహా వివిధ వర్గాల ప్రజలు మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్స్, వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లను సందర్శించేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామాల నుంచి మొదలుకొని పట్టణాల్లో ఇంటింటికీ నల్లాల ద్వారా మంచి నీరు సరఫరా జరుగుతున్న తీరును మంచినీటి పండుగ రోజున ప్రజలకు వివరించాలన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత నీటి కోసం ఎలాంటి ఇబ్బందులు లేని విషయాన్ని తెలపాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి ఉచితంగా నల్లాలు బిగించి స్వచ్ఛమైన, సురక్షితమైన నీటిని అందిస్తున్న తీరును ఈ సందర్భంగా నిర్వహించే సభల్లో వివరించాలన్నారు. ఇందులో సెర్ప్ ఉద్యోగులందరినీ భాగస్వాములను చేయాలని ఆదేశించారు.

బీజేపీ టిఫిన్ బైఠక్



మల్కాజిగిరి: మహా జన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా మల్కాజిగిరిలోని సఫిల్‌గూడ మినీ ట్యాంక్ బండ్ వద్ద శనివారం టిఫిన్ బైఠక్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు మాట్లాడుతూ తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రవణ్, రాజ్యలక్ష్మి, భానుప్రకాష్,వాసంశెట్టి శ్రీనివాస్,రమణారెడ్డి, సదానంద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

